క్లుప్తంగా

రవన్న వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

భానుపురి : మార్చి 9న ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాయల రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకుడు కారింగుల వెంకన్న అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో వర్ధంతి సభ పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉద్యమాల బాట పట్టిన రావన్న నేటి తరానికి ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నరసన్న, సయ్యద్, పీఓడబ్ల్యూ సహాయ కార్యదర్శి సూరం రేణుక, సూర్యాపేట పట్టణ కార్యదర్శి ఎస్‌కే గులాం, పీఓడబ్ల్యూ నాయకులు పద్మ, పార్టీ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్వోత్తంరెడ్డి

ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూరు మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలువురి కుటుంబాలను బుధవారం ఏఐసీసీ నాయకుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి తదితరులు పరామర్శించారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాకి వెంకట్ రెడ్డి మాతృమూర్తి యశోదమ్మ, గుండగాని వెంకట నరసమ్మ, సామ సత్తిరెడ్డి కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, బుడిగ లింగయ్య, పరికపల్లి వెంకటేష్, సుధగాని వెంకటేష్, మల్లయ్య, కునుకుంట్ల రాములు, నవీల మురళి, షేక్ షరీఫ్ బాబా, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న రైతుకు సన్మానం



నిజాయితీ చాటుకున్న సోంమల్లయ్యను సన్మానిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని కోటమర్తి స్వాతి అనే మహిళకు చెందిన వ్యవసాయ భూమి 20 గుంటలు 2016లో నాగారం మండలం దేవరనేని కొత్తపల్లికి చెందిన లింగాల సోంమల్లయ్య పేరున రికార్డులో పొరపాటున నమోదు చేశారు. అయితే ఈ విషయం తెలిసిన స్వాతి సోంమల్లయ్య దృష్టికి తీసుకెళ్లగా ఆ రైతు వెంటనే స్పందించి పైసా ఆశించకుండా తిరిగి ఆమె పేరున గురువారం భూమిని రిజిస్ట్రేషన్ చేయించారు. దీంతో నిజాయితీ చాటుకున్న రైతు సోంమల్లయ్యను కార్యాలయంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సీహెచ్.యాదగిరి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ కార్మికుడికి నివాళి

అర్వపల్లి : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన అర్వపల్లి గ్రామ పంచాయతీ కార్మికుడు బందెల చినయల్లయ్య(80) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన 30 ఏళ్లుగా గ్రామ పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్నారు. మృతుడికి మాజీ సర్పంచ్ బైరబోయిన సునీతరామలింగయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు నివాళులర్పించారు.

అన్ని రంగాల్లో రాణించాలి



రామన్నగూడెం పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

అర్వపల్లి : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈఓ బి.బాలు నాయక్ కోరారు. రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన స్వపరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యాశాఖ మంత్రిగా రమావత్ భవ్యశ్రీ, కలెక్టర్‌గా జి.రేవతి, డీఈఓగా జె.భవ్యశ్రీ, ఎంఈఓగా టి.పూజ, హెచ్‌ఎంగా బాబుతో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం చిప్పలపెల్లి ధర్మయ్య, ఉపాధ్యాయులు సుధారాణి, ఎస్.వెంకన్న, బి.వేమారెడ్డి పాల్గొన్నారు.

నర్సిరెడ్డికే గెలుపు అవకాశం

అర్వపల్లి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికే గెలుపు అవకాశాలు ఉన్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం అర్వపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో వజ్జె శ్రీనివాస్, నోముల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నత్తనడకన భవనాల నిర్మాణం

- జీపీ కార్యాలయాలకు సొంత భవనాల ఏర్పాటులో ఆలస్యం
- బొల్లంపల్లి, రామన్నగూడెంలలో నిధుల లేమి సమస్య
- సూర్యానాయక్‌తండా, ఉయ్యాలవాడ గ్రామాల్లో ప్రారంభం కాని పనులు



రామన్నగూడెంలో నిలిచిపోయిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు



బొల్లంపల్లిలో కొనసాగుతున్న భవన నిర్మాణం

అర్వపల్లి : కొత్త గ్రామ పంచాయతీలకు నిర్మించతలపెట్టిన సొంత భవనాల నిర్మాణ పనులు కొన్నేళ్లుగా కొనసాగుతున్నాయి. జాజిరెడ్డిగూడెం మండలంలోని బొల్లంపల్లి, ఉయ్యాలవాడ, రామన్నగూడెం, సూర్యానాయక్‌తండాలలో గత కొన్నేళ్ల కిందట భవన నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా ఒక్కో పంచాయతీ కార్యాలయ భవనాన్ని రూ.20లక్షలతో నిర్మించతలపెట్టారు. అయితే రామన్నగూడెంలో భవనం పనులు స్లాబ్ వరకు జరిగాయి. తర్వాత నిధుల లేమితో పనులు ఆగాయి. బొల్లంపల్లిలో భవనం పనులు రెండేళ్లుగా కొనసాగుతున్నాయి. ఇక్కడ కూడా నిధుల లేమి సమస్యే నెలకొంది. ఇటీవల ఈ భవనం పనులను మళ్లీ మొదలుపెట్టారు. సూర్యానాయక్‌తండా, ఉయ్యాలవాడ గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలోనే ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద నిధులు మంజూరు కాగా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. స్థలాలు ఉన్నప్పటికీ పనుల ప్రారంభంలో జాప్యం జరుగుతోంది. ఇక వేల్పుచెర్లలో ఇటీవల భవన నిర్మాణానికి నిధులు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయి.

స్లాబ్ వరకు పనులు జరిగాయి



మా గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి హెచ్ఎం మోర ఆనంద స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఆ స్థలంలో భవన నిర్మాణ పనులు చేపట్టాం. ప్రస్తుతం స్లాబ్ లెవల్ వరకు పనులు జరిగాయి. అయితే బిల్లు సకాలంలో రాక పనులు ఆగాయి. బిల్లు విడుదల చేస్తే పనులు పూర్తి చేస్తాం.

– రమావత్ పీరమ్మ, మాజీ సర్పంచ్, రామన్నగూడెం

బిల్లులు సకాలంలో రాకపోవడంతో..



బొల్లంపల్లిలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం గోడల నిర్మాణ పనులు చేపడుతున్నాం. బిల్లు సకాలంలో రాక పనులు ఆలస్యమయ్యాయి. త్వరలో భవన నిర్మాణ పనులను పూర్తి చేస్తాం.

– దానం సుజాతయాదగిరి, మాజీ సర్పంచ్, బొల్లంపల్లి

ప్రజలపై పరమశివుని ఆశీస్సులు ఉండాలి

- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



మేళ్లచెరువులో లైటింగ్ ప్రభలను ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

మేళ్లచెరువు : పరమశివుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఆకాంక్షించారు. మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైటింగ్ ప్రభలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, మండల నాయకులు శంకర్‌రెడ్డి, బాల వెంకటరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, జనిగ సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి



ఆందోళన వ్యక్తం చేస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : గుంపుల తిరుమలగిరి నుంచి భక్తాళాపురం వయా నేలమర్రి, గాజులమల్కాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తాళాపురం గ్రామంలోని నేలమర్రి సరిహద్దులో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీటీ రోడ్డు నిర్మాణం కోసం మంజూరైన రూ. 3కోట్ల 60లక్షల నిధులు పనుల్లో జాప్యం వల్ల వెనక్కు పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌కు నోటీసులు అందజేసి వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జుట్టుకొండ గణేష్, ఇరుగు రమేష్, బుస్సా రామయ్య, నెమ్మాది వీరయ్య, గోపాల్‌దాస్ శ్రీరాములు, సుంకరి వెంకటేశ్వర్లు, కిరణ్, నెమ్మాది నవీన్, పాపయ్య, జ్యోతిబసు, చిరు తదితరులు పాల్గొన్నారు.

3,4,5 తేదీల్లో యోగా, ధ్యాన శిక్షణ



అర్వపల్లిలో తహసీల్దార్ శ్రీనివాసులుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న నిర్వాహకులు

అర్వపల్లి : అర్వపల్లిలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్‌ల ఆధ్వర్యంలో మార్చి 3, 4, 5 తేదీలలో మూడు రోజుల పాటు జరిగే ఉచిత యోగా, ధ్యాన శిక్షణను విజయవంతం చేయాలని సూర్యాపేట హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సెంటర్ ఇన్‌చార్జ్ ఎస్.గోవర్ధనగిరి కోరారు. అర్వపల్లిలో నిర్వహించే యోగా, ధ్యాన శిక్షణ కరపత్రాలను గురువారం విడుదల చేశారు. అనంతరం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. 15 ఏళ్ల దాటిన వారంతా ఈ శిక్షణకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశిక్షకులు మునునూరి వెంకటరంగారావు, నూకల ఉపేందర్, అభ్యాసకులు శేఖర్, వెంకటేష్, దడిపల్లి వెంకట్, భూపతి శ్రీనివాస్‌గౌడ్, మేకల సత్యనారాయణ, మర్రిపల్లి సురేష్, మనుబోతుల వీరయ్య, వనం రమేష్, డి.సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో ఉద్యమించాలి



చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు

భానుపురి : బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమి కొట్టి ఈ దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్య తీసుకొచ్చిన యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అని, ఆయన స్ఫూర్తితో నేటి యువత ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకుడు బండి రవి అన్నారు. గురువారం చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి సందర్భంగా స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దింటి అశోక్ రెడ్డి, వీరబోయిన లింగన్న, దండి ప్రవీణ్, దూదిపాల ప్రవీణ్, రమేష్, సురేష్, సైదులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన చంద్రశేఖర్ ఆజాద్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా గురువారం మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహేష్, లింగయ్య, పృథ్వీ, ప్రవీణ్, నవీన్, ప్రతాప్, గణేష్, రవి, లిఖిత్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని భక్తాళాపురం గ్రామానికి చెందిన గోపాల్‌దాస్ శ్రీరాములు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న చైతన్య వేదిక సభ్యులు బాధితుడికి సాయం అందించేందుకు ముందుకురావాలని దాతలని అభ్యర్థించారు. దీంతో దాత యర్రంశెట్టి సైదయ్య స్పందించారు. అతడు కొంత మంది మిత్రులను కలిసి నగదును సేకరించారు. కీత యాదగిరి రూ.25వేలు, యర్రంశెట్టి రాంబాబు రూ. 5వేలు, యర్రంశెట్టి సైదయ్య రూ. 5వేలు, యర్రంశెట్టి రవీందర్ రూ. 5వేలు, యర్రంశెట్టి ఉపేందర్ రూ. 5వేలు, బాల్త్ శ్రీనివాస్ రూ. 5వేలు అందించారు. సేకరించిన మొత్తం నగదు రూ.50వేలను యర్రంశెట్టి సైదయ్య గురువారం బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక కన్వీనర్ నెమ్మాది వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు చింతం వెంకటేశ్వర్లు, జుట్టుకొండ గణేష్, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం



సూర్యాపేట : పిల్లలమర్రిలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



సూర్యాపేట : పిల్లలమర్రిలో వేడుకలకు హాజరైన భక్తులు

సూర్యాపేట : మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా గురువారం తెల్లవారు జామున ఎరకేశ్వరస్వామి దేవాలయం ఎదుట శివపార్వతుల కల్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా నామేశ్వరస్వామి దేవాలయం నుంచి ఉత్సవ విగ్రహాలను పల్లకిలలో బొడ్రాయి సమీపంలోని ఎరకేశ్వరస్వామి దేవాలయానికి తీసుకువచ్చారు. ఉపవాస దీక్షలు, జాగరణ చేసే భక్తులు భారీగా తరలిరావడంతో దేవాలయం కిక్కిరిసింది. గ్రామ పురోహితులు పులి హరిప్రసాద్ శర్మ, ఆలయ వంశపారంపర్యం ప్రధాన అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ సంప్రదాయ బద్ధంగా కల్యాణ తంతు నిర్వహించారు.

అర్వపల్లి : మహాశివరాత్రి ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. బుధవారం అర్ధరాత్రి అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, కొమ్మాల, బొల్లంపల్లి, పర్సాయపల్లి కాసర్లపహాడ్ తదితర గ్రామాల శివాలయాల నందు శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అర్వపల్లిలో మాజీ జెడ్పీటీసీ–మాజీ ఎంపీపీ దావుల వీరప్రసాద్‌యాదవ్–మనీషా దంపతులు ఉత్సవమూర్తుల విగ్రహాలను, తలంబ్రాలు, పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తమ ఇంటి వద్ద నుంచి గుట్టపైకి తీసుకెళ్లి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పులిచర్ల ప్రభు–స్నేహ దంపతులు, దాసరి సోమయ్య, మాజీ జెడ్పీటీసీ కొరపెడత అవిలయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : నాగులపహాడ్‌లోని శ్రీ త్రికుటేశ్వర ఆలయంలో మహాశివ రాత్రి సందర్భంగా బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. జాగరణ కోసం వచ్చిన వేలాది మంది భక్తులు కల్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ, కోలాటం పోటీలను దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పోగుల జానయ్య ప్రారంభించారు. అనంతరం దేవాలయం వద్ద గ్రామానికి చెందిన సంకరమద్ది చక్రారెడ్డి–లక్ష్మమ్మల జ్ఞాపకార్థం కుమారులు సంకరమద్ది పుల్లారెడ్డి–సుజాత, దామోదర్‌రెడ్డి–వరలక్ష్మి, ఇంద్రారెడ్డి–అరుణలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు దేవయ్య, కొండా జానకిరాములు, దామోదర్‌రెడ్డి, రవి, మీసాల సోమయ్య, నాగయ్య, బక్కయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : కర్విరాల, కొత్తగూడెం, తుంగతుర్తి గ్రామాల్లోని శివాలయాల్లో బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణాన్ని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే కొత్తగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దొనకొండ రమేష్‌సంధ్య దంపతులు ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు అనంతరామ శాస్త్రి, వెంకన్నమాధవ్, శేషుశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : వర్ధమానుకోట ఏకాంబేశ్వరస్వామి ఆలయంలో భక్తులు బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.



అర్వపల్లి : ఉమామహేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం తిలకిస్తున్న భక్తులు



పెన్‌పహాడ్ : నాగులపహాడ్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న దాతలు



తుంగతుర్తి : కర్విరాలలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



చివ్వెంల : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ



నాగారంలో ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్స్‌ను తరలిస్తున్న అధికారులు

తిరుమలగిరి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసింది. మొత్తం ఓటర్లు 59 మంది ఉండగా 56 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ హరిప్రసాద్ తెలిపారు. ఉదయం 8 గంటలకు ఓటింగ్ ప్రారంభమై 4 గంటల వరకు ముగిసింది. పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

చివ్వెంల : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రశాంతంగా ముగిసాయి. మండల వ్యాప్తంగా ఉన్న 117 మంది ఉపాధ్యాయులకు గాను 113 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలోని పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఐ మహేశ్వర్, తహసీల్దార్ క్రిష్ణయ్య తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలో గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 23 మంది ఉపాధ్యాయులకు గాను 23 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్రాన్ని సూర్యాపేట డీఎస్పీ జి.రవి, సీఐ రఘువీర్‌రెడ్డి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎస్ఐ బాలకృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జలంధర్‌రావు, గిర్దావర్ పాటి వెంకట్‌రెడ్డి, ఏఎస్ఐ రామకోటి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : నల్లగొండ – ఖమ్మం – వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ గురువారం మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో 52 మంది ఓటర్లకు గాను 50 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ వేణుమాధవ్ రావు, డీఎస్పీ రవితో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్, ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, ఆర్ఐ ప్రదీప్ రెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మండల కేంద్రంలో గురువారం ప్రశాంతంగా జరిగాయి. పెన్‌పహాడ్ మండలంలో 52మంది ఓటర్లు ఉండగా 49మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ గోపికృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : నల్లగొండ – ఖమ్మం – వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో 94.44 ఓటింగ్ శాతం నమోదైనట్లు తహసీల్దార్ దయానందం తెలిపారు. తుంగతుర్తి మండలంలో మొత్తం 54 మంది ఓటర్లు ఉండగా వీరిలో 51 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సరళిని సూర్యాపేట డీఎస్పీ రవి పరిశీలించారు.

నాగారం : నాగారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నాగారం మండలంలో మొత్తం 23 మంది ఓటర్లు ఉండగా 23 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.బ్రహ్మయ్య, సీఐ రాఘువీర్‌రెడ్డి, ఎస్ఐ ఎం.ఐలయ్య, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్‌ను ఆర్డీఓ వేణుమాధవ్ రావు, డీఎస్పీ రవి వేర్వేరుగా పరిశీలించారు. ఎన్నికల సరళిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో మొత్తం 29మంది ఓటర్లు ఉండగా 29 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ వీరన్న, పోలింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : నల్లగొండ – ఖమ్మం – వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 41మంది ఓటర్లకు గాను 39మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ వేణుమాధవ్‌రావు తనిఖీ చేశారు.

క్రీస్తు రాజు ఆలయ వార్షికోత్సవం



కోలాటం ఆడుతున్న మహిళలు

ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూరు మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలోని క్రీస్తు రాజు దేవాలయం 30వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ కతోలిక మేత్రాసన పీఠాధిపతులు కరణం ధమన్ కుమార్ మాట్లాడారు. ప్రభువు చూపిన శాంతి మార్గంలో పయనించి మానవాళి ఆదర్శప్రాయమైన జీవితం కొనసాగించాలని అన్నారు. అనంతరం నెమ్మికల్ గ్రామంలో కోలాటాలు, చప్పట్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కతోలిక గురువులు అలెగ్జాండర్, కిరణ్, బాలశౌరి, మరియన్న, తిప్పాబత్తిని బాలశౌరి, కార్తీక్, గ్రామస్తులు గంపల నారాయణ, పురం జాన్, గరిగంటి ప్రకాష్, పురం సైదులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఇక్కట్లు తీరేనా..

- పదో తరగతి పరీక్ష కేంద్రం కోసం నాగారం మండల విద్యార్థుల ఎదురుచూపు
- ఇతర మండలాల్లో కేటాయిస్తుండడంతో తప్పని దూర భారం



పదో తరగతి పరీక్ష రాసేందుకు ఇతర మండలాలకు వెళ్తున్న నాగారం మండల విద్యార్థులు(ఫైల్)

నాగారం : నూతనంగా ఏర్పడిన నాగారం మండలంలో పదవ తరగతి పరీక్ష కేంద్రం లేకపోవడంతో ఏటా విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. గత ఎనిమిదేళ్లుగా పరీక్ష కేంద్రాల కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. అయినా విద్యాశాఖ అధికారులు పరీక్ష కేంద్రాలను కేటాయించకపోవడంతో నిరాశ తప్పడం లేదు. మార్చి 21 నుంచి పది పరీక్షలు ప్రారంభం అవుతుండటంతో.. ఈ ఏడాదైనా పరీక్ష కేంద్రాలను కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మండలంలో ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్‌స్కూల్, బీసీ గురుకులంతోపాటు, ఒక ప్రైవేటు స్కూల్ ఉన్నాయి. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాసేందుకు సుమారు 8 నుంచి 10 కి.మీ వెళ్లాల్సి వస్తుంది. దీంతో విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు.

మూడు మండలాల్లో పరీక్షలు..

నాగారం మండలం నుంచి పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు మూడు మండలాలకు వెళ్లి పరీక్షలు రాయనున్నారు. ఉమ్మడి మండలాల ప్రకారం పరీక్ష కేంద్రాలను నిర్వహిస్తుండటంతో మండలంలోని పసునూర్, పస్తాల, శాంతినగర్, లక్ష్మాపురం గ్రామాల విద్యార్థులు తుంగతుర్తిలో, నాగారం, నాగారంబంగ్లా, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, డి.కొత్తపల్లి, పేరబోయినగూడెం, నర్సింహులగూడెం గ్రామాల విద్యార్థులు జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో, ఫణిగిరి, ఈటూరు, మామిడిపల్లి గ్రామాల విద్యార్థులు తిరుమలగిరి మండల కేంద్రంలో పది పరీక్షలు రాయనున్నారు. దీంతో విద్యార్థులు సుమారు 8 నుంచి 10 కి.మీలకు పైగా దూరం ప్రయాణించాల్సి వస్తుంది. దీనికితోడు మండలంలోని పలు గ్రామాలకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. నాగారం మండల కేంద్రంలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతి ఏడాది కోరుతున్నప్పటికీ మంజూరు కాకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



నాగారం మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి. నాగారంలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ గత ఏడాది డీఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశాం. మండలంలో పరీక్ష కేంద్రం లేకపోవడంతో టెన్త్ విద్యార్థులు ఏటా తుంగతుర్తి, అర్వపల్లి, తిరుమలగిరి మండలాలకు వెళ్లి పరీక్షలు రాయడానికి ఇబ్బందులు పడుతున్నారు.

– గుంటకండ్ల ముకుందారెడ్డి, నాగారంబంగ్లా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

అర్వపల్లి : సీఎం సహాయనిధి పేదలకు వరమని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి అన్నారు. కొమ్మాల గ్రామానికి చెందిన వల్లపు సాయిలు భార్య మహేశ్వరికి వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యే సామేల్ ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును గురువారం ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందడి పూర్ణచంద్రారెడ్డి, కుక్కడం సైదులు, గంగదెరి శ్రీనివాస్, కె.శ్రీనివాసరెడ్డి, బి.ప్రవీణ్, కె.ఉదయ్, వెంకట్‌రెడ్డి, రంజిత్, సుధాకర్‌రెడ్డి, వీరభద్రం, శ్రీను, సైదులు, నరేష్ పాల్గొన్నారు.